**ప్రముఖ కథా రచయిత్రి ఆచార్య ఎం.కె. దేవకి**

అనంతపురం,జూలై18,మనంన్యూస్‌: రోజు రోజుకూ వ్యాపారమ యమైపోతున్న కాంక్రీట్ బంధాలకు స్వస్తి చెప్పి ఆత్మీయ కుటుంబ సంబంధాలను సజీవంగా నిలుపుకోవాలని ప్రముఖ కథా రచయిత్రి ఆచార్య మహాసముద్రం కోదండరెడ్డి దేవకీ పేర్కొన్నారు. గురువారం ఉదయం అనంతపురంలోని కె.ఎస్.ఎన్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వెన్నెల సహృదయ సాహిత్య వేదిక, ద్వితీయ భాషా విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో హిందుపురానికి చెందిన నవలా రచయిత్రి, గాయకురాలు మాడుగుల సులోచనాదేవి రచించిన 'కాశ్మీరం' నవలను శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయ పూర్వ కుల సచివులు ఆచార్య పీ.ఎల్. శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్య వక్తగా దేవకీ హాజరై కాశ్మీరం నవలను సమీక్షించారు. 1980 - 90 దశకం నవలా సాహిత్యానికి స్వర్ణయుగం వంటిదన్నారు. కనుపర్తి వరలక్ష్మమ్మ, ఇల్లిందలి సరస్వతి దేవి, యద్దనపూడి, ఎందరో ఉన్నత శ్రేణి రచయిత్రుల ఆలోచనా విధానం వల్ల స్త్రీవాద నవలా సాహిత్యం అభివృద్ధి చెందిందని, సులోచనాదేవి రచనా శైలి కూడా ఈ కోవకే చెందుతుందన్నారు.ఈ నవలలో మనోహర్ పాత్రను రచయిత్రి హిమాల యమంత ఉన్నతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. అనుకోని మలుపులతో కాకుండా పాఠకులు సులభంగా కథను ఊహించేలా రాసిన సులోచనాదేవి కాలం నుంచి భవిష్యత్తులో మరెన్నో మంచి కథలు, నవలలు రావాలని ఆకాం క్షిస్తున్నా నని దేవకి పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినులు స్త్రీవాద సాహి త్యం చదవడం వల్ల కొన్ని రకాల సమస్యలను వారే స్వయంగా పరిష్కరిం చుకోగలుగుతారన్నారు. ఇలాంటి మరెన్నో సాహితీ పుస్తకాలను గ్రంథాలయంలో విద్యార్థినులకు, అధ్యాపకులకు అందుబాటులో ఉంచుతా మన్నారు. ఆచార్య పీ.ఎల్. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సాహిత్యం ఎప్పుడూ సమాజానికి హితమే బోధి




స్తుందని, జిల్లానుంచీ ఇంకా మంచి వస్తువులతో వైవిధ్యంగా రచనలు చేయాలని సూచించారు. నెల్లూరుకు చెందిన ప్రముఖ నవలా రచయిత్రి ములుగు లక్ష్మీ మైథిలి మాట్లాడుతూ కాశ్మీరం నవలలోని మానవ సంబంధాల ఆవశ్యకత

నేటి సమాజానికి ఎంతో ఆదర్శమన్నారు. తెలుగు అధ్యపకురాలు హేమమాలిని నవలపై ఆత్మీయ స్పందన తెలియజేస్తూ కాశ్మీరం నవల మనో వైజ్ఞానిక రచనను తలపిస్తుందన్నారు. కవయిత్రి, విమర్శకురాలు జి. యమునా రాణి మాట్లాడుతూ నవలలోని నాలుగు దాంపత్య జంటల్లో నాలుగు పురుష పాత్రలూ చాలా ఉదాత్తమైనవని, భార్యాలపై ఎక్కడా ఆధిపత్యాన్ని ప్రదర్శించకుండా సున్నిత కుటుంబ బాంధవ్యాలను ఇనుమడించేలా ఆయా పాత్రలను రచయిత్రి మలిచారని కొనియాడారు. అనంతరం రచయిత్రి సులోచనాదేవిని, అతిథులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వెన్నెల సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఉద్దండం చంద్ర శేఖర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ రమణ, వెన్నెల ప్రచార కార్యదర్శి వల్లమ్ రమేష్, సంస్కృత, హిందీ విభాగాధిపతులు శర్మ, కృష్ణవేణి, రచయితలు డాక్టర్ బాలగొండ ఆంజనేయులు, సూర్యనారాయణ రెడ్డి, బాలాభారతమ్మ, కవయిత్రి సైరాభాను, విశ్రాంత కార్మిక శాఖాధికారి కృష్ణారెడ్డి, అధ్యాపకురాలు సునీత, విద్యార్థినులు పాల్గొన్నారు.

మనం Fri, 19 July 2019
epaper.manamnews.com/c/41542869

Minutes of the activity



130

21.9.2019

శనివారం

తెలుగు విభాగం ఇతర ద్వితీయ భాషా విభాగాలతో సంయుక్త సమావేశం నిర్వహించి రేపు జరుగబోయే పుస్తకావిష్కరణ సభ నిరాటంకంగా జరగడానికి అవసరమైన విధి విధానాలను నిర్ణయించడం జరిగింది.

చర్చనీయాంశాలు:– 1. కార్యక్రమ నిర్వహణకు అనుకూలంగా ఆడిటోరియం సదుపాయాలను పర్యవేక్షించడం.

2. విద్యార్థినులు, ఉపన్యాసకులకు విషయం తెలిపి వారందరూ సకాలంలో కార్యక్రమానికి హాజరయ్యేటట్లు చూడటం.

3. కార్యక్రమ నిర్వహణ బాధ్యతల కొరకు ప్రధానోపన్యాసకులకు వినతి పత్రం సమర్పించడం.

4. జిల్లా కలెక్టర్‌కు సమర్పించవలసిన వినతి పత్రాలను విద్యార్థినులతో తయారు చేయించడం.

21.9.19

B. H. Mali[illegible]

# Report of the activity

# పుస్తక ఆవిష్కరణ సభా నివేదిక

శ్రీ చెన్నంశెట్టి బాబావలిరావుగారు రచించిన **"మహాభారతంలో స్త్రీమూర్తులు – సాధికారత"** అనే పుస్తకాన్ని అనంతపురం జిల్లా కలెక్టర్ దంపతులు ఆవిష్కరించి అంకితం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమం కె.యస్.యన్. ప్రభుత్వ మహిళా కళాశాల ఆడిటోరియంలో ద్వితీయ భాషా విభాగముల పర్యవేక్షణలో 22-9-2019 ఆదివారం నాడు జరిగింది. ఈకార్యక్రమానికి ఆచార్యులు పి.యల్. శ్రీనివాసరెడ్డి, ప్రముఖకవి అనంత పద్యం రచయిత అమ్మదిన్నె వెంకటరమణ ప్రసాద్, ఆచార్యులు తుమ్మపూడి కోటేశ్వరరావు, గొల్లాపిన్ని శేషాచలం మొ॥ సాహితీవేత్తలు, మునిసిపల్ కమీషనర్, జాయింట్ కలెక్టర్, ఆర్.డీ.వో మొ॥ ప్రభుత్వాధికారులు హాజరయ్యారు. సమావేశాన్ని ప్రముఖ రేడియో వ్యాఖ్యాత, తెలుగు భాషావికాసఉద్యమ కార్యదర్శి డా॥ జగర్లపూడి శ్యామసుందరశాస్త్రిగారు సమన్వయం చేశారు. సాహితీవేత్తలందరూ మహాభారత ప్రాశస్త్యాన్ని, అందులోని స్త్రీమూర్తుల సౌజన్యాన్నిగురించి వివరించారు. ఒక మంచి పుస్తకం వెలుగులోనికి రావడానికి కారణమైన కలెక్టర్ గారిని అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ యం. సత్యనారాయణగారిని గురించి కళాశాల తెలుగు విభాగాధిపతి శ్రీమతి వి. హేమమాలిని పరిచయం చేశారు. వసతిగృహంలో అసంపూర్తిగా ఉన్నగదుల నిర్మాణానికి, మంచినీటి సౌకర్యం, ఇంకా ఇతర సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను కళాశాల విద్యార్థినులు ఈ సందర్భంగా కలెక్టర్ గారికి అందజేశారు. కలెక్టర్ గారు మాట్లాడుతూ ప్రపంచంలో ఏ భాష మాట్లాడేవారికైనా గొప్ప సాహిత్య సంపద ఉన్నదని, మనం మన సాహిత్యాన్ని, సంస్కృతిని కాపాడుకోవాలని అన్నారు.స్త్రీలను గౌరవించే సమాజమే అభివృద్ధి చెందుతుందని, ఈపుస్తకంలోని 30 మంది స్త్రీమూర్తుల పాత్రలను గురించి తెలుసుకుంటే వారి ఔన్నత్యం తెలుస్తుందని చెప్పారు.అనంతరం సభలో పాల్గొన్న వారందరినీ కలెక్టర్దంపతులు శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా॥ వి. శంకరయ్య, ద్వితీయ భాషా విభాగాధిపతులు వి. హేమమాలిని, వి. ప్రహ్లాద, డా॥ కె.కె.వి. శర్మ, జి. కృష్ణవేణి, విద్యార్థినులు, ఉపన్యాసక, ఉపన్యాసకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రిన్సిపల్

PRINCIPAL
KSN Govt. Degree College for Women
ANANTHAPURAMU - 515 001.

# Book Release Program

| | |
|---|---|
| Date of the Activity | : 22-09-2019 |
| Academic Year | : 2019-20 |
| Name of the Activity | : Book Release Program |
| Author of the Book | : Dr. Chennamsetti BabavaliRao |
| Name of the Book | : Mahabharatamlo stree murthulu - Saadhikaaratha |
| Objective of the Activity | : to inculcate passion and interest in literature Among the students |
| Conducted by | : Departments of Second Languages and District Collector, Anantapur |
| Chief Guest of the Program | : Sri. Delhi Rao, Joint Collector<br>Smt. Prasanthi, Municipal Commissioner<br>Prof. P.L. Srinivasa Reddy<br>Prof. Tummapudi Koteswara Rao<br>Dr. A. Venkata Ramana Prasad etc. |
| Program Presided by | : M. Satyanarayana, District Collector, Anantapur |
| Name of the Principal | : Dr. P. Sankaraiah |
| Name of the Program Officer | : Smt. B. Hemamalini, Lecturer in Telugu<br>Dr. K.K.V. Sarma, GF in Sanskrit |
| Place of the Activity Conducted | : Auditorium |
| No. of Students Participated | : All the Students |
| Names of the Lecturers Involved in the Activity | : B. Hemamalini<br>B. Prahlada<br>Dr. K.K.V. Sarma |

Circular


13

21.9.19

సర్క్యులర్

రేపు అనగా 22.9.19 ఆదివారం మన కళాశాల లో తెలుగు భాషా విభాగము సంయుక్తంగా శ్రీ చెన్నంశెట్టి బాబావలిరావుగారు రచించిన మహాభారతం - స్త్రీ మూర్తులు - సాక్షాత్కారం అనే పుస్తకావిష్కరణ సభ ఉదయం 9 గంటలకు కళాశాల లైబ్రరీలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు, ఇంకా ఇతర కవులు, సాహితీ వేత్తలు రానున్నారు. కళాశాల అధ్యాపకులందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా ప్రార్థన.

21.9.19

తెలుగు భాషా విభాగము

Varalakshmi 21/9/19

Meeting in Principal chamber – joint collector expressing his remarks – felicitation to the collector by the author of the book




ఆహ్వానము
మహాభారతం - స్త్రీ మూర్తులు - సాధికారత
గ్రంథావిష్కరణ
: కృతి సమర్పణ :
: కృతి స్వీకరణ :



# Coverage in news papers

చైతన్య ఎంపికయ్యారు.
రిక, సింధు, మధురిమ,
భవ్య, శ్రీదేవి, మస్వీత,
-14 బాలురలో జయ
లేష్, రాకేష్ రెడ్డి, కార్తి
విష్ణు, పవన్ ఉన్నారు.


# అనంతపురం

ఆంధ్రజ్యోతి 5
అనంతపురం • సోమవారం
23 సెప్టెంబరు 2019
www.andhrajyothy.com


## మహాభారతంలోని స్త్రీమూర్తుల పాత్రలు స్ఫూర్తిదాయకం : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

అనంతపురం టౌన్, సెప్టెంబరు 22 : మహిళా సాధికారతకు మహాభారతంలోని స్త్రీ మూర్తుల పాత్రలు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. కళారత్న డాక్టర్ సీహెచ్ బాబావలిరావు రచించిన 'మహాభారతం-స్త్రీమూర్తులు-సాధికారత'పుస్తకాన్ని ఆదివారం స్థానిక కేఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించి, కలెక్టర్ దంపతులకు అంకితం చేశారు.

ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాబావలిరావు రచించిన ఈ పుస్తకంద్వారా స్త్రీమూర్తుల పాత్రల ఔచిత్యాన్ని తెలుసుకోవచ్చన్నారు. జేసీ డిల్లీరావు మాట్లాడుతూ విద్యార్థులు మహాభారతాన్ని చదివి అందులోని నీతిని తమ జీవితాలకు అన్వయించుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ దంపతులు పుస్తక రచయిత బాబావలిరావు దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కలెక్టర్ సత్యనారాయణ సతీమణి స్వర్ణశ్రీ, నగరపాలకసంస్థ కమిషనర్ ప్రశాంతి, ఎస్కేయూ విశ్రాంత ఆచార్యుడు కోటేశ్వరరావు, రవిప్రసాద్ పాడి, మాడుగుల ప్రఫుల్ల, అమళ్లదిన్నె వెంకటరమణప్రసాద్, ఆచార్య పీఎల్ శ్రీనివాసరెడ్డి, గొల్లాపిన్ని శేషాచలం, ఏలూరు యంగన్న తదితరులు పాల్గొన్నారు.

## అన్ని కాలాల్లోనూ స్త్రీ ధీశాలి

### 'మహాభారతం- స్త్రీమూర్తులు- సాధికారత' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టరు సత్యనారాయణ తదితరులు

**అనంతపురం విద్య, న్యూస్‌టుడే:** అన్ని కాలాల్లోనూ స్త్రీలు సహనానికి ప్రతీకలని, అలాగే ధీశాలిగా గుర్తింపు పొందారని కలెక్టరు సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం అనంతపురంలోని కేఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 'మహాభారతం-స్త్రీమూర్తులు-సాధికారత' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కళారత్న డాక్టర్ సి. హెచ్. బాబావలిరావు పుస్తకాన్ని రచించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టరు మాట్లాడుతూ మహాభారతంలోని స్త్రీమూర్తుల పాత్రలు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ పుస్తకంలో 30 మంది ఔన్నత్యాన్ని తెలుసుకోవచ్చన్నారు. స్త్రీలు గౌరవించిన సమాజంలో అభివృద్ధి ఉంటుందన్నారు. ఇక్కడ పుస్తకాన్ని ఆవిష్కరించడం, అంకితం పొందడం మరచిపోలేని అనుభూతిని మిగిల్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు డిల్లీరావు, కమిషనరు ప్రశాంతి, రవిప్రసాద్‌పాడి, విశ్రాంత ఆచార్యులు కోటేశ్వరరావు, పి. ఎల్. శ్రీనివాసరెడ్డి, మాడగుల ప్రపుల్ల, ఆమళ్లదిన్నె వెంకటరమణ, ఏలూరి ఎంగన్న, శేషాచలం తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చైతన్యంతోనే సాధికారత

• జిల్లా కలెక్టర్ సత్యనారాయణ



పుస్తకావిష్కరణ చేస్తున్న కలెక్టర్ దంపతులు

**అనంతపురం కల్చరల్:** మహిళా చైతన్యంతోనే సాధికారిత సాధ్యమవుతుందని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. పూర్వం నుంచి నేటి వరకూ స్ఫూర్తిదాయక వ్యక్తిత్వంతో మహిళలు గౌరవాన్ని కాపాడుకుంటూ వస్తున్నారని కొనియాడారు. కళారత్న డాక్టర్ బాబావలి రావు రచించిన 'మహాభారతం – స్త్రీమూర్తులు – సాధికారత' పుస్తకాన్ని స్థానిక కేఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో కలెక్టర్ దంపతులు సత్యనారాయణ, స్వర్ణశ్రీ ఆదివారం ఆవిష్కరించి అంకితం తీసుకున్నారు. రవిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. మహాభారతంలోని స్త్రీ మూర్తుల పాత్రలు స్ఫూర్తిదాయకమని అన్నారు. బాబా వలి తన రచన ద్వారా దాదాపు 30 స్త్రీ మూర్తుల పాత్రల ఔచిత్యాన్ని కొనియాడారని తెలిపారు. అన్ని కష్టాలను ఎదుర్కొని ధీరవనితలుగా నిలచిన ఆ పాత్రలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. ఆత్మీయ అతిథులుగా విచ్చేసిన జేసీ డిల్లీరావు, నగరపాలక కమిషనర్ ప్రశాంతి తదితరులు మాట్లాడుతూ.. పురాణేతిహాసాల పట్ల సరైన అవగాహన ఈతరం వారు ఇలాంటి పుస్తకాలు సమయం దొరికినప్పుడల్లా చదవాలని సూచించారు. విద్యార్థులు తమ జీవితాలకు అన్వయించుకోవాలని సూచించారు. డాక్టర్ అమళ్లదిన్నె వెంకటరమణప్రసాదు, డాక్టర్ మాడుగుల ప్రఫుల్లా... గ్రంథ సమీక్ష చేశారు. అధికారులకు సాహిత్యాభిలాష కూడా ఉంటే మానసిక ప్రశాంతత ఉంటుందని అభిప్రాయపడ్డారు. అనంతరం కలెక్టర్ దంపతులతో పాటు పలువురు కవులను సన్మానించారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు డాక్టర్ గొల్లాపిన్ని శేషాచలం, ఆచార్య పీఎల్ శ్రీనివాసరెడ్డి, ఏలూరు యంగన్న తదితరులు పాల్గొన్నారు.

పెన
నిశ

Minutes of the activity



41

28-1-20

Permission letter



కె.యస్.యన్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల
అనంతపురము
ద్వితీయభాషా విభాగములు
(తెలుగు, సంస్కృతం, హింది)

శ్రీమతి బి. హేమమాలిని
తెలుగు ఉపన్యాసకులు

కుమారి జె. కృష్ణవేణి
హింది ఉపన్యాసకులు

డా॥కె. కాశీవిశ్వేశ్వరశర్మ
సంస్కృత ఉపన్యాసకులు

తేది: 10-02-2020.

అనుమతి పత్రము

మన అనంతపురం జిల్లాకు చెందిన కవి, రచయిత అయిన శ్రీ కుంటిమద్ది శేషశర్మగారి రచనలపైన ఒక అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని కళాశాల ద్వితీయ భాషా విభాగాలు మరియు జగర్లపూడి ధార్మికనిధి నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమం ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు కళాశాల ఆడిటోరియంలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి ప్రథమ సంవత్సర విద్యార్థినులను తీసుకువెళ్లడానికి, తమరు సభలో ముఖ్య అతిథిగా వ్యవహరించడానికి అనుమతించవలసిందిగా మనవి.

10.2.2020
Principal
K.S.N Govt. Degree College
for Women
ANANTAPURAMU

ద్వితీయ భాషా విభాగములు

బి. హేమమాలిని

జె. కృష్ణవేణి

కె.కె.వి. శర్మ

ksnwths2018@gmail.com
తెలుగు - 9966792260
హింది 9390084859
సంస్కృతం -9440361342

Circular



15

10.2.2020.
అనంతపురం

సర్క్యులర్

ఈరోజు మన కళాశాలలో మధ్యాహ్నం రెండుగంటలకు జక్కంపూడి ధార్మిక నిధి మరియు కళాశాల ద్వితీయ భాషా విభాగములు సంయుక్తంగా మన అనంతపురం జిల్లాకు చెందిన కవి, రచయిత శ్రీ కుంటిమద్ది శేషశర్మగారి జీవితం, రచనలపైన ఒక ఉపన్యాసం కార్యక్రమం నిర్వహించాలని సంకల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రథమ సంవత్సర విద్యార్థినులు, మరియు అధ్యాపకులు వచ్చి సభను జయప్రదం చేయాలని మనవి.

కళాశాల ద్వితీయ భాషా
విభాగములు

10.2.2020
Principal
K.S.N. Govt. Degree College
for Women
ANANTAPURAMU

Invitation

మా తెలుగుతల్లికి మల్లెపూదండ! దేశభాషలందు తెలుగులెస్స!!



**కె.ఎస్.ఎన్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, అనంతపురము**

మరియు



# జగర్లపూడి ధార్మిక నిధి

**సంయుక్త ఆధ్వర్యములో**

**ఆహ్వానము**

## శ్రీ కుంటిమద్ది శేషశర్మ గారి సాహితీ వైభవం

వేదిక : కె.ఎస్.ఎన్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, అనంతపురం

తేది : 10.02.2020, సోమవారం మ॥ 2.00 గం॥

**-: అధ్యక్షులు :-**

డా॥ గొల్లాపిన్ని శేషాచలంగారు

**-: ముఖ్య అతిథులు :-**

శ్రీ డిల్లీరావు, ఐ.ఏ.ఎస్., గారు, సంయుక్త కలెక్టరు,

డా॥ పి. శంకరయ్య గారు, ప్రధానాచార్యులు

**-: విశిష్ట అతిథులు :-**

ఆచార్య పి.ఎల్. శ్రీనివాసరెడ్డి గారు, విశ్రాంత ఆచార్యులు — డా॥ అవధానం నాగరాజారావు గారు

ఆచార్య మాద్దుల ప్రఫుల్ల గారు, శ్రీసత్యసాయి విశ్వవిద్యాలయం — డా॥ దాసరి హరిశ్చంద్రరామా గారు

**-: ప్రధాన వక్త :-**

డా॥ అమళ్ళదిన్నె వేంకటరమణ ప్రసాదు గారు, ఏకలవ్య ప్రబంధ కవి

ఆహ్వానము: శ్రీమతి కరణం విక్రమరాజుభారతి

జ్యోతి ప్రజ్వలనం

రాష్ట్రగీతాలాపన

పరిచయము: శ్రీమతి బి.హేమమాలిని, తెలుగు విభాగం

శ్రీ నెరణికి జోస్యుల కృష్ణశాస్త్రి

-: సంగీతం :-

శ్రీ కె.వి.మహీధర రావు శ్రీమతి భాస్కర కృష్ణవేణి

శ్రీమతి కోడూరు బృందామణి పా.పా.ప్రే.

-: అభినందనలు :-

శ్రీమతి రాగిణి మకరంద, శ్రీ సదానంద, శ్రీ సుధాసింధు

శ్రీ శరదిందు, శ్రీ రంగధామ, శ్రీమతి పద్మిని, శ్రీమతి సౌదామిని

-: సౌజన్యం - సహకారం :-

| | |
|---|---|
| శ్రీమతి సుజాత అమళ్ళదిన్నె | కుమారి జె. కృష్ణవేణి, హిందీ విభాగము |
| శ్రీ బదరీనాథ్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు | డా॥ క. కాశీ విశ్వేశ్వర శర్మ, సంస్కృత విభాగము |
| శ్రీ భాస్కర సుబ్రహ్మణ్యశర్మ | శ్రీ బి.ప్రహ్లాద్, తెలుగు ఉపన్యాసకులు |
| శ్రీ ఓబులదాసు, పాతపాటల ప్రేమికుల సంఘం | శ్రీ గుత్తి హరీష్ |

నమస్సులతో : డా॥ జగర్లపూడి శ్యామసుందర శాస్త్రి, చరవాణి: 94405 21912

# Report of the Activity

## సాహిత్య సమాలోచన సభ

| | |
|---|---|
| కార్యక్రమం పేరు | - కుంటిమద్ది శేషశర్మ సాహితీ సమాలోచనం |
| నిర్వహించిన సందర్భం | - అనంతపురం రచయితలపై సదస్సులు నిర్వహించడం |
| నిర్వహించిన తేది | - 10-2-2020 |
| కార్యక్రమ నిర్వాహకులు | - ద్వితీయ భాషా విభాగాలు, జగర్లపూడి ధార్మిక నిధి |
| పాల్గొన్న వారు | - కళాశాల విద్యార్థినులు, ఉపన్యాసక, ఉపన్యాసకేతర సభ్యులు |
| సభాధ్యక్షత | - కళాశాల ప్రధానోపన్యాసకులు డా॥ పి.శంకరయ్య, |
| ముఖ్య అతిథి | - శ్రీ ఢిల్లీరావుగారు, సంయుక్త కలెక్టర్, అనంతపురం జిల్లా, డా॥ అమళ్లదిన్నె వెంకటరమణ ప్రసాదు గారు ప్రముఖ కవి, డా॥ గొల్లాపిన్ని శేషాచలంగారు, విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు ప్రాచార్య పి.యల్ శ్రీనివాసరెడ్డిగారు, విశ్రాంత తెలుగు ఆచార్యులు డా॥ మాడుగుల ప్రఫుల్ల గారు, ఆచార్యులు, సంస్కృత విభాగం, శ్రీ సత్యసాయి విశ్వ విద్యాలయం, ఇంకా కుంటిమద్దివారి కుటుంబ సభ్యులు ఇతరులు |
| కార్యక్రమ నిర్వహణోద్దేశ్యం | - విద్యార్థినులకు అనంతపురం జిల్లాకు చెందిన కవులు రచయితలను గురించి, వారి రచనలను గురించి అవగాహన కలిగించడం. |

అనంతపురం జిల్లాకు చెందిన పద్య కవి, రచయిత, సాహిత్య విమర్శకుడు అయిన కుంటిమద్ది శేషశర్మ గారి రచనలపైన అవగాహన కలిగించడానికి, వారి జీవిత విశేషాలను గురించి పరిచయం చేయడానికి ఈరోజు కె.యస్.యన్. ప్రభుత్వ మహిళా కళాశాలలో ద్వితీయ భాషా విభాగము మరియు జగర్లపూడి ధార్మిక నిధి సంయుక్తంగా ఒక సాహితీ సభను నిర్వహించారు. ఈసమావేశానికి విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు శ్రీ గొల్లాపిన్ని శేషాచలంగారు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీ ఢిల్లీరావుగారు, కళాశాల ప్రధానోపన్యాసకులు డా॥ పి.శంకరయ్యగారు, విశిష్ట అతిథులుగా శ్రీకృష్ణ దేవరాయవిశ్వ విద్యాలయ విశ్రాంత ఆచార్యులు ప్రాచార్య పి.యల్.శ్రీనివాస రెడ్డి గారు, డా॥ అవధానం నాగరాజారావుగారు, డా॥ మాడుగుల ప్రఫుల్లగారు విచ్చేశారు. ప్రధాన వక్తగా డా॥ అమళ్లదిన్నె వేంకటరమణ ప్రసాదుగారు వ్యవహరించారు. అతిథులను వేదికపైకికళాశాల సంస్కృతోపన్యాసకులు డా॥ కె.కె.వి.శర్మ ఆహ్వానించారు. కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమయింది. శ్రీ కె.వి. మహీధర రావుగారు మా తెలుగుతల్లికీ ప్రార్థనా గీతం ఆలపించారు. ప్రధానవక్త అమళ్లదిన్నెగారు కుంటిమద్ది శేషశర్మ గారు రచించి "రామిరెడ్డి" అనేకావ్యాన్ని విశ్లేషించి, ఆయన ఇతరరచనలను, అందులోని పద్య విశిష్టతను గురించి వివరించారు. డా॥మాడుగుల ప్రఫుల్లగారు, అవధానం నాగరాజారావుగారు శేషశర్మ గారితో తమకున్న పరిచయాన్ని, అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముఖ్యఅతిథి ఢిల్లీరావుగారు తెలుగు సాహిత్యాన్ని, విద్యార్థులు ఆదరించాలని, కవులను గురించి తెలుసుకోవాలని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా తెలుగుభాష, వైశిష్ట్యం, సాహిత్య విశిష్టత తెలుస్తాయని విద్యార్థినులకు తెలిపారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన శ్రీనివాస రెడ్డిగారు తెలుగు భాషలో ఉన్నసాంకేతికతను గురించి, సాహిత్యం గొప్పదనాన్ని గురించి వివరించారు. అనంతరం అతిథులను నిర్వాహకులు శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కుంటిమద్ది శేషశర్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ద్వితీయ భాషా విభాగాధిపతులు శ్రీమతి. వి. హేమమాలిని, కుమారి. జె. కృష్ణవేణి, డా॥ కె.కె.వి శర్మ, వి.ప్రహ్లాద, జగర్లపూడి ధార్మికనిధి కార్యదర్శి డా॥జగర్లపూడి శ్యామసుందర శాస్త్రి, కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థినులు, కళాశాల ఇతర ఉపన్యాసకులు పాల్గొన్నారు. కార్యక్రమం వందన సమర్పణ, జాతీయ గీతాలాపనతో ముగిసింది.

కళాశాల ప్రిన్సిపల్ సంతకం

# Literary Event

| | |
|---|---|
| **Date of the Activity** | **: 10-2-2020** |
| **Academic Year** | **: 2019-20** |
| **Name of the Activity** | **: Samsmarana Sabha of Kuntimaddi Sesha Sarma** |
| **Objective of the Activity** | **: to inculcate passion and interest in literature Among the students** |
| **Conducted by** | **: Departments of Telugu and Sanskrit and Telugu Bhasha Vikasa Udyamam** |
| **Chief Guest of the Program** | **: Sri. Delhi Rao, Joint Collector<br>Prof. P.L. Srinivasa Reddy<br>Dr. M. Praphulla<br>Dr. A. Venkata Ramana Prasad etc.<br>Dr. Avadhanam Nagaraja Rao** |
| **Program Presided by** | **: Dr. G. Seshachalam** |
| **Name of the Principal** | **: Dr. P. Sankaraiah** |
| **Name of the Program Officers** | **: Smt. B. Hemamalini, Lecturer in Telugu<br>Dr. K.K.V. Sarma, GF in Sanskrit** |
| **Place of the Activity Conducted** | **: Auditorium** |
| **No. of Students Participated** | **: All the Students** |
| **Names of the Lecturers Involved in the Activity** | **: B. Hemamalini<br>B. Prahlada<br>Dr. K.K.V. Sarma** |

**A literary Event organized by the Departments of Telugu and Sanskrit and Telugu Bhasha Vikasa Udyamam in remembrance of Dr. Kuntimaddi Sesha Sarma, a Famous writer of Anantapur District. The Guests introduced the writings of the writer to the students and praised him for his for his writings.**

## Speeches delivered by Dr. A. Venkata Ramana Prasad – Sri. Delhi Rao, Joint Collector – Dr. M. Praphulla









Press note

తేది. 10-2-2020,
అనంతపురము.

## పత్రికా ప్రచురణార్థం

అనంతపురం జిల్లాకు చెందిన పద్య కవి, రచయిత, సాహిత్య విమర్శకుడు అయిన కుంటిమద్ది శేషశర్మ గారి రచనలపైన అవగాహన కలిగించడానికి, వారి జీవిత విశేషాలను గురించి పరిచయం చేయడానికి, ఈరోజు కె.యస్.యన్. ప్రభుత్వ మహిళా కళాశాలలో ద్వితీయ భాషా విభాగములు మరియు జగర్లపూడి ధార్మిక నిధి సంయుక్తంగా ఒక సాహితీ సభను నిర్వహించారు. ఈసమావేశానికి విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు శ్రీ గొల్లాపిన్ని శేషాచలం గారు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీఢిల్లీరావుగారు, కళాశాల ప్రధానోపన్యాసకులు డా॥ పి.శంకరయ్యగారు, విశిష్ట అతిథులుగా శ్రీకృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయ విశ్రాంత ఆచార్యులు ప్రాచార్య పి.యల్.శ్రీనివాస రెడ్డి గారు, డా॥ అవధానం నాగరాజారావుగారు, డా॥ మాడుగుల ప్రఫుల్లగారు విచ్చేశారు. ప్రధాన వక్తగా డా॥ అమళ్లదిన్నె వేంకటరమణప్రసాదుగారు వ్యవహరించారు. అతిథులను వేదికపైకి కళాశాల సంస్కృతోపన్యాసకులు డా॥ కె.కె.వి.శర్మ ఆహ్వానించారు. కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమయింది. శ్రీ కె.వి. మహీధర రావుగారు మాతెలుగుతల్లికి ప్రార్థనా గీతం ఆలపించారు. ప్రధానవక్త అమళ్లదిన్నెగారు కుంటిమద్ది శేషశర్మ గారు రచించిన "రామిరెడ్డి" అనేకావ్యాన్ని విశ్లేషించి, ఆయన ఇతరరచనలను, అందులోని పద్య విశిష్టతను గురించి వివరించారు. డా॥మాడుగుల ప్రఫుల్లగారు, అవధానం నాగరాజారావుగారు శేషశర్మ గారితో తమకున్న పరిచయాన్ని, అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముఖ్యఅతిథి ఢిల్లీరావుగారు తెలుగు సాహిత్యాన్ని విద్యార్థులు ఆదరించాలని, కవులను గురించి తెలుసుకోవాలని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా తెలుగుభాష ఔన్నత్యం, సాహిత్య విశిష్టత తెలుస్తాయని విద్యార్థినులకు తెలిపారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన శ్రీనివాస రెడ్డిగారు తెలుగు భాషలో ఉన్న సాంకేతికతను గురించి, సాహిత్యం గొప్పదనాన్ని గురించి వివరించారు. అనంతరం అతిథులను నిర్వాహకులు శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కుంటిమద్ది శేషశర్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ద్వితీయ భాషా విభాగాధిపతులు శ్రీమతి. బి. హేమమాలిని, కుమారి. జె. కృష్ణవేణి, డా॥ కె.కె.వి శర్మ, బి.ప్రహ్లాద, జగర్లపూడి ధార్మికనిధి కార్యదర్శి డా॥ జగర్లపూడి శ్యామసుందరశాస్త్రి, కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థినులు, కళాశాల ఇతర ఉపన్యాసకులు పాల్గొన్నారు. కార్యక్రమం వందన సమర్పణ, జాతీయ గీతాలాపనతో ముగిసింది.

10-2-2020

కళాశాల ప్రిన్సిపల్ సంతకం

PRINCIPAL
KSN Govt. Degree College for Women
ANANTHAPURAMU - 515 001.

# Coverage in news papers

## తెలుగు సాహిత్యాన్ని ఆదరించాలి: జేసీ

అనంతపురం విద్య, ఫిబ్రవరి 10: విద్యార్థులు, ప్రజలు తెలుగు సాహిత్యాన్ని ఆదరించాలని జేసీ ఢిల్లీరావు సూచించారు. సోమవారం కేఎస్ఎన్ ఉమెన్ డిగ్రీ కళాశాలలో కవి, రచయిత కుంటిమద్ది శేషశర్మ రచనలపై కళాశాల తెలుగు విభాగం, జాగర్లపూడి ధార్మిక నిధి సంయుక్తంగా సాహితీ సభ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జేసీ మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు సాహిత్యాన్ని ఆదరించాలన్నారు. కవులు, రచయితల గురించి తెలుసుకోవాలన్నారు. వక్తలు శేషాచలం, శ్రీనివాసరెడ్డి, నాగరాజురావు, మాడుగల ప్రపుల్ల, ప్రిన్సిపాల్ శంకరయ్య మాట్లాడుతూ తెలుగు సాహిత్యం గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. మనిషి మనుగడ సాహిత్యంతో ముడిపడి ఉంటుందన్నారు. తర్వాత అతిథులు, వక్తలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కుంటిమద్ది శేషశర్మ, తెలుగు విభాగాధిపతులు హేమమాలిని, కుమారి, కృష్ణవేణి, కేకేవీ శర్మ, ప్రహ్లాద, జాగర్లపూడి ధార్మికనిధి కార్యదర్శి శ్యామసుందరశాస్త్రి, విద్యార్థులు పాల్గొన్నారు.



జేసీ ఢిల్లీరావును సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, సభ్యులు

## 'కుంటిమద్ది'తో కీర్తి

అనంతపురం కల్చరల్: పద్య కవిగా, రచయితగా, సాహిత్య విమర్శకుడిగా కుంటిమద్ది శేషశర్మ జిల్లాకు ఎంతో ఖ్యాతి తెచ్చారని పలువురు వక్తలు అన్నారు. సోమవారం స్థానిక కేఎస్ఎన్ ప్రభుత్వ మహిళా కళాశాలలో కుంటిమద్ది శేషశర్మ రచనలపై అవగాహన కార్యక్రమం జరిగింది. విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు గొల్లాపిన్ని శేషాచలం అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా సంయుక్త కలెక్టర్ డిల్లీరావు ఆత్మీయ అతిథిగా విచ్చేసి నిర్వాహకులను అభినందించారు. పాతతరం కవులు, రచయితల శైలి, సామాజిక దృక్పథాలను తర్వాతి తరాల వారు అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అష్టావధాని అముళ్లదిన్నె వెంకటరమణప్రసాద్, ఆచార్య పీఎల్ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**Activity Report**

| | | |
|---|---|---|
| Date of the Activity | : | 17-3-2018 |
| Academic Year | : | 2017-18 |
| Name of the Activity | : | Work Shop on the Short Stories of famous women Writers |
| Objective of the Activity | : | to educate students on women issues |
| Conducted by | : | Departments of Second Languages and Jenne Vishnavi Bhaashaa Saahity Vedika |
| Chief Guest of the Program | : | Prof. M.K. Devaki, Kaki Aruna<br>Smt. R. Sasikala, M.T. Jyotsna<br>Dr. M. Pragathi, Jayalakshmi Raj<br>G. Nirmalarani, Shahanaz Begum |
| Name of the Principal | : | Smt. P. Kalyani |
| Name of the Program Officer | : | Smt. B. Hemamalini, Lecturer in Telugu<br>Dr. K.K.V. Sarma, GF in Sanskrit |
| Place of the Activity Conducted | : | Seminar Hall |
| No. of Students Participated | : | All the Students |
| Names of the Lecturers Conducted the Program | : | B. Hemamalini<br>B. Prahlada |

**Brief Report:**

To educate the students on women issues and to introduce the famous women writers of Anantapur District, the Departments of Second Languages and Saahitee Sravanthi conducted a workshop on the occasion of International Women's Day. In this programs upcoming literary activists presented papers on 6 famous women writer of Anantapur Dstrict.

R. Sasikala Presented her views on Cheluri Ramadevi's book Swecchaganam. M.T. Jyotsna Presented paper on "amma nanna suseela" written by jayalakshmi raj. Aruna Kaki reviewed the book "Gajukalu" written by Nirmalarani. Smt. B. Hemamalini reviewed the book "Mantala odilo" written by Dr. M.K. Devaki

# Review of famous writers short stories of Anantapur District



## వర్తమాన సాహితీ తరంగాలు - 2

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా

6 మంది మహిళా సాహిత్యకారుల గ్రంథాలపై సమీక్షా సదస్సు

వేదిక : కె.ఎస్.ఎన్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, అనంతపురం

తేది : 17-3-2018, శనివారం, ఉదయం 10-00 గం॥లకు

కార్యక్రమము

| | | |
|---|---|---|
| ఆహ్వానం | : | దాదిమురగట్ల హిదయతుల్లా, సాహితీ స్రవంతి జిల్లా ప్రధాన కార్యదర్శి, అనంతపురం |
| అధ్యక్షత | : | పి. కళ్యాణి, ప్రిన్సిపాల్, కె.ఎస్.ఎన్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, అనంతపురం |
| ముఖ్యఅతిథి | : | డా॥ యం.కె. దేవకి, విశ్రాంత తెలుగు ఆచార్యులు, ఎస్.కె.యు. అనంతపురం |
| సభ నిర్వహణ | : | జి. హేమమాలిని, తెలుగు ఉపన్యాసకులు |
| | | కుమారి జె. కృష్ణవేణి, హిందీ ఉపన్యాసకులు |
| | | డా॥ కె. కాశీవిశ్వేశ్వర శర్మ, సంస్కృత ఉపన్యాసకులు, |
| సమన్వయకర్త | : | కటుకం కృష్ణవేణి, సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు, అనంతపురం |

| | | | | |
|---|---|---|---|---|
| సమీక్షకులు | : | 1. రాధవేణి శశికళ | - | స్వేచ్ఛా గానం (రచన : చేలూరి రమాదేవి) |
| | | 2. అరుణ కాకి | - | గాజుకళ్లు (రచన : నిర్మలా రాణి) |
| | | 3. జి. హేమమాలిని | - | మంటలబడిలో (రచన : డా॥ దేవకి) |
| | | 4. టీ.సరగంధపరళ జ్యోత్స్న | - | అమ్మనాన్న సుశీల (రచన : జయలక్ష్మిరాజు) |
| | | 5. డా॥ ప్రగతి | - | మా తుర్కు సలాం (రచన : శశికళ) |
| | | 6. గన్నేర్ల ఉమాదేవి | - | శేషప్రశ్న (రచన : షహనాజ్ బేగం) |

సాహిత్యాభిమానులందరూ పై కార్యక్రమమునకు విచ్చేసి సభను జయప్రదం చేయాలని కోరుతున్నాము.

సంయుక్త నిర్వహణ

సాహితీ స్రవంతి
జిల్లా కమిటీ, అనంతపురం

కె.ఎస్.ఎన్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,
తెలుగు, సంస్కృత, హిందీ భాషా విభాగములు
అనంతపురం.

# Report of International Women's Day Celebrations

| | |
|---|---|
| కార్యక్రమం పేరు | – వర్తమాన సాహితీ తరంగాలు – 2 మహిళా రచయిత్రుల కథలు,నవలలపై సమీక్ష |
| నిర్వహించిన సందర్భం | – అంతర్జాతీయ మహిళా దినోత్సవం |
| నిర్వహించిన తేది | – 24-03-2018 |
| కార్యక్రమ నిర్వాహకులు | – ద్వితీయ భాషల విభాగములు, సాహితీ స్రవంతి అనంతపురం జిల్లా శాఖ |
| పాల్గొన్న వారు | – కళాశాల విద్యార్థినులు, ఉపన్యాసక, ఉపన్యాసేతర సభ్యులు, సాహితీ స్రవంతి సభ్యులు |
| సభాధ్యక్షత | – కళాశాల ఉపప్రధానోపన్యాసకురాలు కుమారి వై. విజయబృంద |
| ప్రధాన వక్త | – డా॥ యం.కె. దేవకి, విశ్రాంత ఆచార్యులు, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం. |
| పుస్తక సమీక్షకులు | – శ్రీమతి, ఆర్.శశికళ, అరుణాదేవి,యం.టి. జ్యోత్స్న,కటకం కృష్ణవేణి, బి. హేమమాలిని. |
| ప్రత్యేక ఆహ్వానితులు | – శ్రీమతి. జయలక్ష్మీరాజు, శ్రీమతి. జి.నిర్మలారాణి, శ్రీమతి షహనాజ్ బేగం |
| కార్యక్రమ నిర్వహణోద్దేశ్యం | – మహిళా రచయిత్రుల రచనలను విద్యార్థినులకు పరిచయం చేయడం. |

ప్రపంచవ్యాప్తంగా మార్చి 8వ తేదీన నిర్వహించుకునే మహిళా దినోత్సవం రోజు కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాలలో ద్వితీయ భాషా విభాగములు మరియు మరియు సాహితీస్రవంతి అనంతపురం జిల్లాశాఖ సంయుక్తంగా వర్తమాన సాహితీ తరంగాలు – 2 అనే పేరుతో అనంతపురం జిల్లాకు చెందిన మహిళా రచయిత్రులైన డా॥ యం.కె. దేవకి, ఆర్ శశికళ, చేలూరి రమాదేవి, జయలక్ష్మీరాజు, షహనాజ్ బేగంగార్ల రచనలపై వర్తమాన రచయిత్రులు, సమీక్షకులచేత పుస్తక సమీక్షను నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించినసమావేశానికి కళాశాల వైస్‌ప్రిన్సిపల్ కుమారి వై. విజయబృంద అధ్యక్షతవహించారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు డా॥ యం.కె దేవకి ప్రధానవక్తగా విచ్చేశారు. సాహితీస్రవంతి కార్యదర్శి హిదయతుల్లావేదికపైకి ఆహ్వానించారు. దేవకిగారు మహిళా సమస్యలను గురించి, జరిగిన, జరుగుతున్న అనేక ఉద్యమాలను గురించి చక్కటి విశ్లేషణాత్మకమైన ఉపన్యాసం చేశారు. అనంతరం పుస్తకాల సమీక్ష ప్రారంభమైంది. ఇందులో ఆర్. శశికళగారు చేలూరి ఉమాదేవి గారి స్వేచ్ఛా గానం అనే నవలను సమీక్ష చేశారు. అరుణాదేవి గారు జి.నిర్మలారాణి రచించిన గాజుకళ్లుఅనే కథల సంపుటిని సమీక్షించారు. అలాగే బి. హేమమాలిని గారు ఆచార్య యం.కె. దేవకి రచించిన మంటల ఒడిలో అనే కథల సంపుటిని సమీక్షించారు. యం.టి. జ్యోత్స్నగారు జయలక్ష్మీ రాజు గారి అమ్మ–నాన్న–సుశీల అనే పుస్తకాన్ని సమీక్షించారు. తరువాత రచయిత్రులు షహనాజ్ బేగంగారు, నిర్మలారాణిగారు, జయలక్ష్మీరాజుగారు, దేవకిగారు, తమ రచనా అనుభవాలను విద్యార్థినులతో పంచుకున్నారు. డా॥ కె.కె.వి.శర్మగారు వందనసమర్పణ చేశారు. జాతీయగీతాలాపనతో కార్యక్రమం ముగిసింది. ఈకార్యక్రమంలో ద్వితీయ భాషల విభాగాధిపతులు శ్రీమతి. బి. హేమమాలిని,కుమారి. జె. కృష్ణవేణి, డా॥కె కె. వి. శర్మ ఇంకా ఇతర ఉపన్యాసకులు, సాహితీ స్రవంతి సభ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

PRINCIPAL
KSN Govt. Degree College (Women)
ANANTAPUR.

కళాశాల ప్రధానోపన్యాసకుల సంతకం

## Permission Letter

**కె.యస్.యన్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల**
**అనంతపురము**
**ద్వితీయభాషా విభాగములు**
(తెలుగు, సంస్కృతం, హింది)


శ్రీమతి బి.హేమమాలిని — తెలుగు ఉపన్యాసకులు
కుమారి జె.కృష్ణవేణి — హింది ఉపన్యాసకులు
డా॥కె.కాశీవిశ్వేశ్వరశర్మ — సంస్కృత ఉపన్యాసకులు


తేది: 23-3-2018

**అనుమతిపత్రము**

ప్రధానోపన్యాసకులు,
కె.యస్.యన్ ప్రభుత్వ మహిళాడిగ్రీకళాశాల,
అనంతపురము.

విషయం: 'వర్తమాన సాహితీ తరంగాలు' సభా నిర్వహణ - అనుమతిగురించి

"కాశంసెట్టి సుభద్రమ్మ నారాయణ స్వామి ప్రభుత్వ మహిళా కళాశాల ద్వితీయ భాషా విభాగములు మరియు "సాహితీ స్రవంతి, అనంతపురం జిల్లా శాఖ" సంయుక్తంగా 24-3-2018 శనివారం ఉదయం గం.11లకు కళాశాల మనటీవీ రూములో "మర్తమాన సాహితీ తరంగాలు" అనే పేరుతో అనంతపురం జిల్లాకు చెందిన ఆరుగురు రచయిత్రులు, కవయిత్రులు రచించిన రచనలపై సమీక్షా సమావేశం నిర్వహించాలని తలపెట్టాము. ఆ రచయిత్రులు కూడా సభకు విచ్చేయుచున్నారు. ఇందుకు తమరు అనుమతించి సభాధ్యక్షులుగా వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి.

ద్వితీయ భాషా విభాగములు

బి. హేమమాలిని

జె.కృష్ణవేణి

కె.కె.వి.శర్మ


ksnwths2018@gmail.com
తెలుగు - 9966792260 హింది 9390084859 సంస్కృతం -9440361342


Invitation to the guests – students attended the program – Key note address of Dr. M.K. Devaki – speech by Kum. Y. Vijayabrunda – Book review by B. Hemamalini, R. Sasikala






వర్తమాన సాహితీ తరంగాలు - 2
తేది : 24-3-2018, శనివారం,
ఉదయం 11-00 గం||లకు









**DISTRIBUTION OF STUDY MATERIAL**

**Objectives:**

To motivate the students

To help the less privileged

**Needs Identified:**

A majority of the students hail from poor financial background and don't afford purchasing books required for higher education

**Practice:**

Sri. K Padmakar, Lecturer in English has donated a considerable number of books not only to less privileged and meritorious students but also to the departmental library.

**Evidence of Success:**

Students have expressed their joy and happiness on receiving study material at very affordable cost.  The books required for post- graduation in English subject have been given away as incentives to the students.

**Resources:**

Personal contribution of the individual staff members

SRI PADMAKAR DONATED STUDY MATERIAL TO THE STUDENTS WHO GOT




ENROLLED IN POST GRADUATION COURSE IN ENGLISH LITERATURE



Students receiving study material at a very affordable price.   The study material not only offers the complete text of lessons and poems but also plenty of exercises in grammar which help the students in preparing for the exams and learning the language.

**Objectives:**

To provide opportunities to do online courses free of cost.

To expose students to a foreign language in addition to their subjects

**Needs identified:**

To help the students meet the job requirements

The language has much demand in the current job market because of the establishment of Korean industries in the vicinity.

**Practice:**

Students have come forward and expressed their willingness to learn a foreign language.  A certificate in the foreign language has much value in the current scenario. They have also consented to pursue this course through online mode.

**Evidence of Success**

Students have shown interest andhave already registered for the course.

**Resources:**

No financial resources required.
Availability of Smart Phones

## CERTIFICATE COURSE IN INTRODUCTION TO KOREAN LANGUAGE

FROM 18-3-2020 TO 30-6-2020

DURATION: 45 HOURS

# SYLLABUS

# 1. INTRODUCTION TO KOREAN LANGUAGE

2. VOWEL SOUNDS

3. CONSONANT SOUNDS

4. VOWEL AND CONSONANT CLUSTERS

5. BASIC VOCABULARY

6. SIMPLE SENTENCES




**VOCABULARY BUILDING AND DAILY MOTIVATION**

**Objectives:**

To improve the reading, writing and communication skills of the students.

To encourage them by adding to their vocabulary

**Needs Identified:**

A majority of students hail from rural background and are first generation learners

Lack of proper exposure to English language in real life scenario

Daily motivation is necessary to help us remain enthusiastic and optimistic. It is much more important for students who need to identify their goals and targets and have to try incessantly to achieve them.

**Practice:**

A good knowledge of vocabulary helps in improving all areas of learning and mastering a language such as listening, speaking, reading and writing.

The department of English has started this best practice of writing one word a day on the departmental notice board along with its phonetic transcription and meaning.

The students are advised to refer to the word of the day and make a note of this. They are also advised to use that word in a sentence formation so that they learn the correct usage of the word in proper context.

***** In order to convert our dreams into a reality we need to be constantly motivated and time bound.

**Evidence of Success:**

* The best practice of the department of English of writing a motivational thought everyday on the departmental notice board helps the students to prepare achieving their goals.

* The inspiring quotes kindle a desire in the students to desire for a better change in life and thus help them in charting out a goal for themselves.

* In order to achieve our targets we must stay focused and avoid unnecessary distractions. The daily motivation helps the students to set priorities and work accordingly.

* The inspiring thoughts help the students in taking decisions and come out from their lethargic and sometimes pessimistic attitude and put their plans into action.

**Resources:**

No financial resources required

18 7/9 Torrid - /tɔrɪd/ — very hot, sultry scorching

19 8/9 Replete : Full of something
/rɪplɪ:t/

20 10/9 Deploy: Use Effectively, post, locate, situate (for military action).
/dɪplɔɪ/

11/9 Retreat - Move Away, withdraw
/rɪtrɪ:t/

12/9 Feeble : Weak
/fɪ:bl/

/9 Fascinated : Attracted
/fæsɪneited/

/9 Subjugation : Oppression
//sʌbdʒugeiʃən/

/9 Vivid : Clear
/vɪvɪd/

Reinforce : Strengthen and Support
/rɪ:ɪnfɔs/

Vicinity : Surroundings
/vɪsɪnɪtɪ/

Inscription : Letters or Words engraved on something
/ɪnskrɪpʃən/

Diverse : Deviate, depart, move away.
/daivədʒ/

Tread : Step, walk, trample
/~~tr~~/tred/

Start where you are. Use what you have. Do what you can.

The secret of getting ahead is getting started.

We may encounter many defeats but we must not be defeated → Maya Angelou

You only live once. But if you do it right, once is enough.

Start where you are. Use what you have.
Do what you can

If you want something you never had, you have to do something you've never done.

Tough situations build strong people.

Your identity is your most valuable possession. Protect it

Luck is a dividend of sweat. The more you sweat, the luckier you get.

Our greatest glory is not in never falling, but in rising every time we fall.

In order to succeed, your desire for success should be greater than your fear of failure.

The most beautiful thing you can wear is confidence.

If there is no struggle, there is no progress.

... more productive,



**STUDENTS NOTING DOWN THE WORD FOR THE DAY AND THE INSPIRING THOUGHT**